# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 352 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 1 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# మరింత ఉగ్రరూపం దాల్చిన పశ్చిమాసియా

## దద్దరిల్లిన ఇస్ఫహాన్.. ఇరాన్‌లో అణుకేంద్రం, ఆయుధ నిల్వలపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడిన అమెరికా

## కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ ప్రతి దాడి.. శాంతి ప్రణాళిక రూపొందించిన చైనా, పాక్



**దుబాయ్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ ప్రధాన అణుక్షేత్రాలున్న ఇస్ఫహాన్‌పై అమెరికా మంగళవారం భారీగా దాడులు చేసింది. దీంతో ఆకాశంలో భారీ అగ్నిగోళం కనిపించింది. ఇస్ఫహాన్‌లో ఆయుధ నిల్వలున్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్‌లతో అగ్రరాజ్యం దాడి చేసింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అటు పర్షియన్ గల్ఫ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడికి పాల్పడింది. తమకు సహకరించని దేశాలు సొంతంగా చమురు ఏర్పాట్లు చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూంకరించారు. మరోపక్క- కాస్త ముందుగానే యుద్ధాన్ని ఆయన ఆపేస్తారని సంకేతాలు వెలువడుతున్నాయి. తాజా దాడి వీడియోను 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ పోస్టు చేశారు. మరోవైపు పశ్చిమాసియాలో శాంతికి వీలుగా దాడుల్ని తక్షణం ఆపాలని చైనా, పాకిస్థాన్ ప్రతిపాదించాయి.

**అగ్రరాజ్యానికి షాకిస్తున్న దేశాలు**

ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తోన్న అమెరికాకు కొన్ని దేశాలు షాక్ ఇస్తున్నాయి. యుద్ధంలో పాల్గొనే అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి ఇటలీ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రసార మాధ్యమాలు వెల్లడించాయి. ఇటీవల స్పెయిన్ సైతం ఇదే తరహా ప్రకటన చేసింది. ఇరాన్‌పై దాడుల్లో జోక్యం చేసుకోవడానికి ఈయూ దేశాలు ఇష్టపడటం లేదు. సిసిలీలోని తమ కీలక వైమానిక స్థావరాన్ని అమెరికా విమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు ఇటలీ ప్రకటించింది. పశ్చిమాసియాకు వెళ్లే ముందు సిసిలీలోని వైమానిక స్థావరంలో బాంబర్ విమానాలను నిలపడానికి ఇటలీ అనుమతిని అమెరికా కోరినట్లు మీడియా ..మిగతా 2లో



# మూసీపై ప్రజాభిప్రాయ సేకరణ

## నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ..మిగతా 2లో



## మాజీ సీఎం జయలలిత నివాసం సీజ్

కోటిన్నర రూపాయల హౌస్ ట్యాక్స్ బకాయి చెల్లించాలంటూ జీహెచ్‌ఎంసీ నోటీసులు

2

# ఉద్యోగాలపై రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు

**హరీశ్ రావు ఆగ్రహం**

**అసెంబ్లీలో పాలసీలు ఉంటాయి కానీ కుస్తీ పోటీలు ఉండవని వ్యాఖ్య**

**అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారని ఆరోపణ**



**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలసీలను గాలికి వదిలేసి, పహిల్వాన్ల భాషను మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో పాలసీలు ఉంటాయి కానీ పహిల్వాలు, కుస్తీ పోటీలు ఉండవని ఎద్దేవా చేశారు. అసెంబ్లీని కుస్తీల పోటీగా మార్చారని మండిపడ్డారు. కత్తులతో కోలాటంలో తలలు తీసేస్తామని మరో ఎమ్మెల్యే వ్యాఖ్యానించారని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు.

గడిచిన రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి సభలో మాట్లాడిన ఎన్నో అనాగరిక వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. అసెంబ్లీని కూడా ఈ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు నడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

టీ బ్రేక్ పేరుతో, రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నారని, ముఖ్యమంత్రి కేరళ నుంచి వస్తున్నారని, ఆర్థిక మంత్రి ప్రిపేర్ అవుతున్నారని, లంచ్ బ్రేక్ అంటూ ..మిగతా 2లో

## హర్మూజ్ గుండా వెళ్లే నౌకలకు టోల్ వసూల్

ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

2





2

## ట్యాంక్ బండ్ శివకు 5 లక్షల ఆర్థిక సాయం

అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

## కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ సీఐడీ అధికారులు నోటీసులు అందజే శారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ..మిగతా 2లో



# మరింత ఉగ్రరూపం దాల్చిన పశ్చిమాసియా

**మొదటి పేజీ తరువాయి...**
వర్గాలు వెల్లడించాయి.

**హర్మూజ్ తెరవకుండానే యుద్ధ ముగింపునకు ట్రంప్ సిద్ధం!**

ఇరాన్‌తో యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనాన్ని ప్రచురించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవకపోయినా, ప్రస్తుత సైనిక చర్యలను ముగించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికారుల్ని ఉటంకిస్తూ వెల్లడించింది.

హర్మూజ్‌ను బలవంతంగా తెరిపించే ప్రక్రియకు తాము అనుకున్న 4 నుంచి 6 వారాల గడువు కంటే ఎక్కువ సమయమే తీసుకుంటుందని అమెరికా అంచనా వేసిందని తెలిపింది. ఇప్పటికే 30వ రోజుకు చేరుకున్న యుద్ధాన్ని మరింత పొడిగించకుండా ముగించాలని యోచిస్తున్నట్లుగా పేర్కొంది. ఇరాన్ నౌకాదళం, క్షిపణి నిల్వలను బలహీనపరచడాన్ని అమెరికా ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపింది. ఈ లక్ష్యాలు సాధించిన తర్వాత యుద్ధాన్ని తగ్గిస్తూ, దౌత్యపరంగా ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ యోచిస్తున్నారని, హర్మూజ్‌ను వెంటనే తెరవడానికి సైనిక చర్యలు చేపడితే యుద్ధం మరింత కాలం కొనసాగాల్సి వస్తుందని అమెరికా అంచనా వేసిందని చెప్పింది. అందుకే ఆ బాధ్యతను యూరప్, గల్ఫ్ దేశాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలిస్తోందని వెల్లడించింది.

**మా దగ్గర కొనండి.. లేదంటే హర్మూజ్ దాటి తెచ్చుకోండి: ట్రంప్**

ఇరాన్‌పై దాడులకు సహకరించని మిత్రదేశాలపై మండిపడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్– ఆ దేశాల ముందు రెండు ఐచ్ఛికాలు ఉంచారు. అవి తమ నుంచి చమురును కొనుగోలు చేయాలని, లేదంటే హర్మూజ్‌ను దాటి సరకు తెచ్చుకోవాలని తెగేసి చెప్పారు. చమురు ధర పెంపుతో నిరుత్సాహపడిన దేశాలూ ఇలాగే చేయాలన్నారు. కొన్ని దేశాలు వాటిపనిని అవి చేయకపోతే వాటి అణు ఇంధన కర్మాగారాల సంగతి తాను చూడాల్సి వస్తుందని చెప్పారు. ఇజ్రాయెల్ వైపు వెళ్లాల్సిన సైనిక విమానాలను ఫ్రాన్స్ అనుమతించడం లేదని, ఇరాన్ వంటి నరహంతక దేశం విషయంలో సహాయనిరాకరణ చేస్తున్న ఆ దేశాన్ని గుర్తుపెట్టుకుంటామని హెచ్చరించారు.



**మా దృష్టి యురేనియం నిల్వలపైనే: నెతన్యాహు**

ఇరాన్‌పై అమెరికాతో కలిసి నిర్వహిస్తున్న ఆపరేషన్ ఇప్పటికే సగం దూరం దాటిపోయిందని, లక్ష్య సాధన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. టెహ్రాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడంపైనే ఇప్పుడు దృష్టి సారించామని ఆయన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇరాన్ సైనిక, అణు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలపై ఇప్పటికే కోలుకోలేని దెబ్బకొట్టామని చెప్పారు. "వాళ్లు అణ్వాయుధాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వాటిని అమెరికా నగరాలపై వినియోగించే సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటున్నారు. ఆ పర్యవసానాన్ని నివారించడమే యుద్ధం ముఖ్య ఉద్దేశం" అని నెతన్యాహు స్పష్టంచేశారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను బయటకు తరలించాల్సిందేనని ట్రంప్ పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ ఎప్పుడు ముగుస్తుందన్న విషయంపై నెతన్యాహు స్పష్టమైన సంకేతాలు ఇవ్వలేదు.

**భూగర్భ కేంద్రానికి ఇరాన్ యురేనియం**

తాజా దాడులకు కొద్దిసేపటి ముందే ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియంను 18 కంటెయినర్లలో ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్లు ఉపగ్రహ దృశ్యాలు వెల్లడిస్తున్నాయి. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఆ దేశంలో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భారీఎత్తున దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా దుబాయ్ తీరంలో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. చెలరేగిన మంటలు కాసేపటి తర్వాత అదుపులోకి వచ్చాయి. నౌక నుంచి చమురు బయటకు రాలేదని అధికార వర్గాలు తెలిపాయి.

అమెరికా తయారుచేసిన రీపర్ డ్రోన్‌ను ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేసినట్లు తెలుస్తోంది.

పశ్చిమాసియాలో ఉన్న అమెరికా బలగాలు 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' లక్ష్యాల సాధనపై ప్రధానంగా దృష్టి సారించాయని శ్వేతసౌధం పత్రికా వ్యవహారాల కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పష్టం చేశారు. భూతల దాడుల గురించి ప్రశ్నించగా, ట్రంప్ ఇప్పటివరకు అలాంటి అవకాశాన్ని పూర్తిగా ఖండించడానికి నిరాకరించారని చెప్పారు.

ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షకుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంపై ఐరాస భద్రతామండలి అత్యవసరంగా సమావేశమైంది.

తమ దేశానికి చెందిన మూడు చమురు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటి రాగలిగాయని చైనా తెలిపింది. దీనికి సహకరించిన దేశాలకు కృతజ్ఞతలు తెలిపింది. చైనా నుంచి ఇలాంటి ప్రకటన రావడం ఇదే తొలిసారి. అమెరికా ఆంక్షలున్నా చైనా మాత్రం ఇరాన్ నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుంటోంది.

**ఐదు అంశాలతో శాంతి మంత్రం**

పశ్చిమాసియాలో ఘర్షణలకు తెరదించడానికి చైనా, పాకిస్థాన్ ఐదు అంశాల ప్రతిపాదనను తెరపైకి తెచ్చాయి. తమ దేశానికి వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇశాక్ డార్‌తో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశమైనప్పుడు ఇది తెరపైకి వచ్చింది. తుర్కియే, ఈజిప్టు, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులతో తాను జరిపిన చర్చల గురించి డార్ వివరించారు. తక్షణం వైరాన్ని వీడటం, సాధ్యమైనంత త్వరగా చర్చలు ప్రారంభించడం, సైనికేతర లక్ష్యాలకు రక్షణ కల్పించడం, నౌకాయాన భద్రత కల్పించడం, ఐరాస ఒప్పందాన్ని గౌరవించడం గురించి ప్రతిపాదనలో ఉంది. మానవతా సాయానికి వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశాయి.

# ఉద్యోగాలపై రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు

**మొదటి పేజీ తరువాయి...**

ఇలా వివిధ కారణాలతో సభను గంటల పాటు వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారని మండిపడ్డారు. కావాలని సభను రాత్రి వరకు నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేరళ ఎన్నికల కోసం శాసనసభను 30వ తేదీనే నిరవధిక వాయిదా వేశారని ఆరోపించారు. కేరళ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అవసరమేమో కానీ తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ శాసనసభ్యులకు ప్రజా సమస్యలు ముఖ్యమని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు పెద్దగా తేడా లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు,

సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయని అన్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లాంటి వారు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారని గుర్తు చేశారు.

ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పిందని వెల్లడించారు. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వస్తున్నాయని తెలిపారు.

సీఆర్ పాటిల్ తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని అడిగితే సమాధానం వస్తుందని అన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రూ.50 కోట్లు ఖర్చు చేస్తే మరో 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని రెండేళ్ల నుంచి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించడం లేదని ఆరోపించారు. మా మీద కోపం ఉంటే తీర్చుకోవచ్చు... కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపించవద్దని కోరారు.



# హర్మూజ్ గుండా వెళ్లే నౌకలకు టోల్ వసూల్

## ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

**న్యూఢిల్లీ, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.






# మూసీపై ప్రజాభిప్రాయ సేకరణ

**మొదటి పేజీ తరువాయి...**

ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ శివకు 5 లక్షల ఆర్థిక సాయం

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

# కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**
ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో ఆయన చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నోటీసులు జారీ అయ్యాయి. కేసు వివరాల్లోకి వెళితే... జనవరి 29న హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంకలో జరిగిన 'మినీ మేడారం' (సమ్మక్క-సారలమ్మ) జాతర సందర్భంగా గొడవ చోటుచేసుకుంది. జాతరకు వెళుతున్న కౌశిక్ రెడ్డిని, ఆయన కుటుంబాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులతో ఆయన తీవ్రంగా వాగ్వాదానికి దిగారు. తనను అడ్డుకున్న పోలీసులు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీపీ మతాన్ని ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు డిమాండ్ చేసింది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, ఉన్నతాధికారులపై వ్యక్తిగత, మతపరమైన దూషణలకు దిగడం వంటి అంశాలపై అప్పట్లో నమోదైన కేసును ఇప్పుడు సీఐడీ విచారిస్తోంది. దీనికి సంబంధించి ఆయన వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు.

# మాజీ సీఎం జయలలిత నివాసం సీజ్

## కోటిన్నర రూపాయల హౌస్ ట్యాక్స్ బకాయి

## చెల్లించాలంటూ జీహెచ్ఎంసీ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

శ్రీనగర్ కాలనీలోని తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత నివాసానికి ఆస్తి పన్ను చెల్లించక పోవడంతో జీహెచ్ఎంసీ అధికారులు ఆ ఇంటిని సీజ్ చేశారు. మంగళవారం దీనిపై ఆమె కుటుంబ సభ్యులు స్పందించారు. మరో నెల రోజుల్లో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను సెటిల్ చేసుకుంటామని జీహెచ్ఎంసీ అధికారులకు వారు హామీ ఇచ్చారు. దీంతో జయలలిత నివాసానికి వేసిన సీజ్‌ను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. 2025- 26 ఆర్థిక సంవత్సరం ముగియనున్న తరుణంలో.. జీహెచ్ఎంసీ అధికారులు నగర వాసుల నుంచి ఆస్తి పన్ను వసూళ్లు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించకుండా నిలిచిపోయిన నివాసాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ఆ జాబితాలో శ్రీనగర్ కాలనీలో తమిళనాడు మాజీ సీఎం జయలలితకు చెందిన జీ ప్లస్ 4 భవనం సైతం ఉంది. ఈ భవనానికి 2016- 17 నుంచి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించడం లేదని అధికారులు గుర్తించారు. రూ. కోటి 59 లక్షల బకాయిలు ఉండటంతో బిల్డింగ్‌ను అధికారులు సీజ్ చేశారు. అందులో . 78 లక్షలు ప్రిన్సిపల్ అమౌంట్ కాగా రూ. 81 లక్షలు వడ్డీగా తేల్చారు. అందులో రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే 2017 నుంచి ఈ భవనాన్ని నివాసానికి వాడుకుంటున్నామని ఆమె బంధువులు జీహెచ్ఎంసీ అధికారులను గతంలో కోరినట్లు సమాచారం. గత కొంత కాలంగా ఈ భవనం ఖాళీగా ఉంటుంది

# ఈస్టర్ పండుగకు వారం రోజుల ముందు
# ఈస్టర్ హిల్స్ చుట్టు ప్రహరి గోడ నిర్మించడం బాధాకరం



బుద్వేల్ ఈస్టర్ హిల్స్ వద్ద బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి ..



ఈస్టర్ హిల్స్ వద్ద గుమిగూడిన క్రైస్తవులు

### బీ ఆర్ ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి


**బుద్వేల్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ లో 50 సంవత్సరాలుగా ఉన్న ఈస్టర్ హిల్స్ స్థలం చుట్టు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ప్రహరిగోడ నిర్మించడం బాధాకరమని, దీనిపై వర్శిటీ వైస్ చాన్సలర్ పునరాలోచించాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం. ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి అన్నారు. ఈస్టర్ హిల్స్ లో సిలువ ను పెట్టి ఈస్టర్ రోజున క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తు వస్తున్నారని, ఈ భూములన్ని ఒకనాడు బుద్వేల్ బస్తీ ప్రజలవేనన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలు వస్తున్న సందర్భంలో క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విదంగా ఈస్టర్ హిల్స్ చుట్టు ప్రహరిగోడ నిర్మించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ ఖాళీ స్థలాలు కనిపించినా, వాటిని తన వారికి ఎలా అప్పగించాలని ప్రభుత్వం లోని పెద్దలు ఆలోచిస్తున్నారని, వీటిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని చెప్పారు.

**క్రైస్తవులంటే చిన్న చూపు ఎందుకు : స్థానికులు**

50 సంవత్సరాలుగా ఈస్టర్ పండుగ రోజు క్రైస్తవులు ప్రత్యేక ఆరాధనలను బుద్వేల్ ఈస్టర్ హిల్స్ లో చేస్తు వస్తున్నామని బుద్వేల్ కు చెందిన రగడంపల్లి శ్రావణ్, బండ్లగూడెం ప్రసాద్, నందిగామ నర్సింహ్మా, కెఎస్ దయానంద్, కోరని ప్రసాద్ లు తెలిపారు. ఆ స్థలంలో అనేక సార్లు ప్రహరిగోడలు నిర్మాణం చేయాలని వర్శిటీ అధికారులు ప్రయత్నించగా తాము వద్దని సూచించడంతో ఆపివేశారని గుర్తు చేశారు. వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల ఆవరణలో అన్ని మతాల వారికి దేవాలయాలు, ప్రార్ధన మందిరాలు ఉన్నాయని, అవి కేవలం పండుగలప్పుడు, ప్రార్ధనలు చేసుకోవడానికే ఉపయోగించడం జరుగుతుందని గుర్తు చేశారు. వాటన్నింటికి ఎలాంటి అభ్యంతరాలు చెప్పని వైస్ చాన్సలర్ క్రైస్తవుల ప్రార్ధనల స్థలంపై ఎందుకు అంంత వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. పోలీసులు బందోబస్తు తో ఈస్టర్ పండుగకు వారం రోజుల ముందు ఈస్టర్ హిల్స్ చుట్టు ప్రహరి నిర్మించడం పట్ల బాధగా ఉందన్నారు.

ప్రభుత్వంలోని పెద్దలు ఈ విషయంపై జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలన్నారు. ఈస్టర్ హిల్స్ చుట్టు ప్రహరి గోడ నిర్మాణం ఆపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు చెప్పినా ఆయన పట్టించుకోవడం లేదని వా పోయారు. ఈ సందర్భంగా బుద్వేల్ కు చెందిన క్రైస్తవులు పెద్ద సంఖ్యలో ఈస్టర్ హిల్స్ వద్ద గుమిగూడి మౌనంగా నిరసన తెలిపారు. రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అంజయ్య నగర్ డివిజన్‌లో
## మంచినీటి కష్టాలను తీర్చాలి

**హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి డీజీఎంకు వినతిపత్రం సమర్పించిన ఆంజనేయులు సాగర్**

**శేరిలింగంపల్లి : మార్చి 31, (ప్రభాత ఉదయం)**

మాదాపూర్ జోన్ లోని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో నెలకొన్న తీవ్ర మంచినీటి ఎద్దడిని పరిష్కరించాలని కోరుతూ డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ మంగళవారం జలమండలి ఉన్నతాధికారులను కలిశారు. డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డిలకు కలిసి సమస్య తీవ్రతను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, రాజీవ్ నగర్, సిద్ధిక్ నగర్ కాలనీలలో గత కొంతకాలంగా మంచినీటి సరఫరా సక్రమంగా జరుగక అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభం కావడంతో నీటి ఎద్దడి మరింత పెరిగిందని, తక్కువ ఒత్తిడితో నీరు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నీటి ఒత్తిడి పెంచేందుకు అవసరమైన చోట్ల తక్షణమే బూస్టర్ మోటార్లను ఏర్పాటు చేయాలి పైపులైన్లలో ఉన్న అడ్డంకులను తొలగించి క్రమ పద్ధతిలో నీటిని విడుదల చేయాలని సూచించారు. వినతిపై డీజీఎం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి, నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శివ గౌడ్, పి. లక్ష్మయ్య సాగర్, ఎం. లక్ష్మయ్య సాగర్, చంద్రమౌళి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



### మహనీయుల జయంతి ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ ప్రతినిధులు

**రాజేంద్రనగర్, మార్చి 31(ప్రభాత ఉదయం)**


డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంత్ ఉత్సవాలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల కాంగ్రెస్ నాయకులను ఆహ్వాన పత్రం అందజేసి సర్కిల్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్, నాయకులు జీవన్ దాస్, తదితరులు ఉన్నారు.



### డాక్టర్ వేము వందనంకు ఉగాది ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం..2026

**రాజేంద్రనగర్, మార్చి 31(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలానికి చెందిన డాక్టర్ వేము వందనం కు ఉగాది ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం..2026 లభించింది.భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ చేఆమోదించిబడిన మనం ఫౌండేషన్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లోఉగాది ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం..2026 రచయిత, నటుడు, దర్శకులు డా వేము వందనం కు తాను చేసిన సాహితీ సాంస్కృతిక సేవా రంగాల్లో విశిష్ట సేవలకు గుర్తుగా అందజేశారు. ఈ సందర్భంగా వేము వందనం మాట్లాడుతూ తనకు 108వ పురస్కారమన్నారు. మనం ఫౌండేషన్ సంస్థకు వందనం కృతజ్ఞతలు తెలిపారు.



టీకా తీసుకున్న వారికి సర్టిఫికెట్ అందచేస్తున్న రంగారెడ్డి జిల్లా డీ ఎం హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి

## గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్

**బుద్వేల్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లాలలోని 22 సెంటర్లలో 9 నుంచి 14 సం వత్సరాల బాలికలకు హెచ్ పీ వీ (హ్యుమన్ పాపిలోమా వైరస్) అనే వ్యాక్సిన్ ను వేస్తున్నామని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణీ డాక్టర్ లలితాదేవి తెలిపారు. మహిళలలో గర్భాశయ ముఖ క్యాన్సర్ రాకుండ ఈ వ్యాక్సిన్ పనిచేస్తుందన్నారు. మైలావుపల్లి లో వ్యాక్సిన్ పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, హెచ్పీవీ వైరస్ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఇతర క్యాన్సర్ల భారిన పడకుండ కూడా ఉంటారన్నారు. ఈ వ్యాక్సిన్ బాలికలకు అత్యంత మంచిదన్నారు. ఉచితంగా ఈ వ్యాక్సిన్ ను వేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ లలితాదేవి తెలిపారు.



మంద కృష్ణ మాదిగ ను కలసిన క్రైస్తవ సంఘాల నాయకులు గోనె సాల్మన్ రాజు

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందే

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఆల్ ఇం డియా క్రిస్టియన్స్ మూవ్మెంట్ ఫర్ ఈక్వల్ రైట్స్ చేస్తున్న పోరాటానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ సంఘీభావం తెలుపడం సంతోషకరమని ఆ సంఘం సలహదారులు గోనె సాల్మన్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన మంద క్రిష్ణ మాదిగ ను కలిసి కృ తజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోనె సాల్మన్ రాజు, బిషప్ వీరాజి పి ఇశ్రాయేల్, బ్రదర్ జోస్ డేనియల్ లు మాట్లాడుతూ, అనేక కమిషన్లు వివక్ష ఉన్నంత కాలం ఏ మతంలో దళితులున్న వారికి అన్ని అవకాశాలు కల్పించాలని చెబుతున్నాయని గుర్తు చేశారు. చర్చిలకు వెళ్లినంత మాత్రాన దళితుల పట్ల వివక్ష లేకుండా పోతుందా అంటే అలా జరుగడం లేదన్నారు. ఇతర మతాలను ఆచరిస్తున్న దళితులకు ఎస్సీ హోదా ఇస్తున్న మాదిరిగానే క్రైస్తవ్యంలోకి మారిన దళితులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలన్నారు.



స్టంట్ లు చేస్తున్న ద్వి చక్ర వాహనదారుడు

## అత్తాపూర్‌లో రెచ్చిపోయిన బైకర్స్

**బుద్వేల్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ నుంచి ఉప్పర్పల్లి వైపు వెళ్లే మార్గంలో సోమవారం రాత్రి నలుగురు యువకులు పోలీస్ పెట్రోలింగ్ వాహనం ముందే ద్విచక్ర వాహనం టైర్ పైకెత్తి ప్రమాదకరమైన స్టంట్ లు చేశారు. మరో బైక్ పై ఉన్న యువకులు ఈ తతంగాన్నంత వీడియో తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. ఈ వీడియోలు సామాజిక మాద్యమాలలో వైరల్ అయ్యాయి. పోలీస్ వాహనం ముందే స్టంట్ చేసిన ఇద్దరు యువకులు పోలీసులకే సవాల్ విసిరారన్నట్లు ఈ వీడియోలు ప్రసారం అయ్యాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు రాజేంద్రనగర్ డీసీసీ ఎస్ శ్రీనివాస్ ఆదేశాలతో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు సూచన మేరకు పోలీసులు స్టంట్ లు వేసిన, వీడియోలు తీసిన యువకులను పట్టుకున్నారు. ఆ యువకులకు రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. స్టంట్లు వేసిన యువకులు ఆమీర్ బాబా(21), మహ్మద్ అశ్వక్ (19), మహ్మద్ సమీరుద్దీన్ ( 26), మహ్మద్ నసీర్లను అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసుల అదుపులో యువకులు

# కల్తీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రంపై దాడులు

## 4,032 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం - ఒకరి అరెస్ట్

**బుద్వేల్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్ లో ఎస్ కె ఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో అబిడ్స్కు చెం దిన హసన్ అలీ రూపాని (55) అల్లం వెల్లుల్లి తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. అపరిశుభ్రమైన వాతావరణంలో, ప్లాస్టిక్ డబ్బాలలో ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను నిల్వ ఉంచుతున్నాడు. నాణ్యత లేని అల్లం. వెల్లుల్లి తొక్కలను ఉపయోగించి కలుషితం చేస్తున్నారు. ఎసిటిక్ యాసిడ్ ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారు. గ్జాంతమ్ గమ్ పౌడర్ వంటి రసాయనాలను కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ పరిశ్రమ పై మంగళవారం హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు(ఖైరతాబాద్ జోన్), హెచ్- ఫాస్ట్ బృందం సంయుక్తంగా దాడులు చేసి హసన్ అలీ రుపాని ని అరెస్ట్ చేశారు. పరిశ్రమలో రూ.22 లక్షల విలువ చేసే 4,032 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను, 60 కిలోల ముడి సరుకును, 210 కిలోల నాణ్యత లేని వెల్లుల్లి, నాణ్యత లేని అల్లం వెల్లుల్లి పొట్టు సంచులు. 250 కిలోల ఉప్పు, ఎసిడిక్ యాసిడ్, గాంతమ్ గమ్ పౌడర్, ఐదు గ్రైండింగ్ యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. తయారీ దారుడు హసన్ అలీ రుపాని ని మైలార్దేవుపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్కోర్స్ ఇన్స్ పెక్టర్ పి రాఘవేందర్, ఎస్ ఐ శ్రీకాంత్, మైలార్ దేవుపల్లి ఎస్ఐ విశ్వనాద్ రెడ్డిలు పాల్గొన్నారు.



కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు కేంద్రం



హసన్ అలీ రూపాని

# గద్వాల పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి







## జిల్లా కలెక్టర్ బిజ్వాన్ భాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రభాత ఉదయం )**

జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘం అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం స్థానిక అక్షయ బంకిట్ హాల్లో పుర చైర్ పర్సన్ జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న మొదటి బడ్జెట్ సమావేశం కావడంతో నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల మునిసిపాలిటీ ఆస్తిపన్నుల వసూళ్లలో లక్ష్యం కంటే ఎక్కువగానే వసూలు చేయడంతో పర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కు ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అభినందించారు. ప్రభుత్వం నుంచి గద్వాల మునిసిపాలిటీకి రూ.8.5 కోట్ల స్టాంపు డ్యూటీ నిధులు రావాల్సి ఉందని, ఇతర ఆదాయ మార్గాల్లో రూ.23 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనల కట్టుదిట్ట అమలు, పార్కుల నిర్వహణ, పట్టణ సుందరీకరణ, తదితర అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమైన జంక్షన్ల వద్ద భారీ ఫ్లెక్సీ లను ఉంచడంతో ఇబ్బందికరంగా ఉందని, ఫ్లెక్సీలతో పాటు ప్లాస్టిక్ నివారణకు కౌన్సిల్లో తీర్మానం చేసి అమలు చేయాల్సిందిగా సూచించారు. మున్సిపాలిటీలో ప్రతి ఉద్యోగి, ఇతర కార్మికులు బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని, 280 మంది కార్మికులు ఉండడంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, తాగునీటి వృధాను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గద్వాల మునిసిపాలిటీ దుకాణాల ఆదాయం కూడా పెరిగేందుకు నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలని, జనరల్ ఫండ్ సద్వినియోగం చేసుకునేలా ముందుకెళ్లాలన్నారు. మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, శానిటేషన్, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు పార్టీలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా సహకరించాలన్నారు. గత కౌన్సిల్ సమయంలో గద్వాల పట్టణ అభివృద్ధికి రూ.18 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగిందని, భవిష్యత్తులోనూ గద్వాల మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తానన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ పట్టణ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు నిరంతరం వార్డుల్లో తిరుగుతుంటారు కాబట్టి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో సిసి రహదారులు, మురుగు కాలువలు, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించడమే ధ్యేయంగా తన వంతుగా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. మునిసిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో, పారదర్శకంగా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకుముందు గద్వాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రతులను జూనియర్ అకౌంట్స్ అధికారి రాజు చదివి వినిపించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మున్సిపాలిటీకి ఆస్తి, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, మున్సిపల్ దుకాణాల అద్దెలు, వివిధ నిధులు, తదితర రూపాల్లో మొత్తం రూ.24.84 కోట్ల అంచనా ఆదాయాన్ని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఇంజనీరింగ్ విభాగం ఖర్చులు, సాధారణ పరిపాలన వ్యయం, తదితర మొత్తం అంచనా ఖర్చు రూ.27.56 కోట్లుగా ప్రస్తావించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను సన్మానించారు. అలాగే పదవీ విరమణ పొందుతున్న మున్సిపాలిటీ కార్మికుడు వెంకటరాజును కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు

**మహిళ ప్రయాణికులకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా**

**కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన**

**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత ఉదయం)**



మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందనలు అన్నారు. మంగళవారం టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపో జరిగిన సమావేశానికి కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకాన్ని మహిళా సాధికారతకు ఉత్తమ మార్గంగా అభినందించారు.రెగ్యులర్ గా వివిధ మార్గాలలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డిపో మేనేజర్ డి. హరి మాట్లడుతు మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువులాంటిధని, ప్రభుత్వానికి కూడ మంచి పేరు తెంచి పెట్టిందని అన్నారు..ఈ పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడుతుంధని తెలియజేసినారు. ప్రజాపాలన ప్రజా పరిరక్షణ పథకంలో భాగంగా ఏఐఎన్ను వైద్య బృందంచె టీజీఎస్ఆర్టీసీ ,కేపీ డిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిచారు. వైద్య బృందం ఆరోగ్య చిట్కాలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు, కుకట్పల్లి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రభాత ఉదయం)**



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.27 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలోని ఏకైక ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాల అన్నది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలి అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు దూరం ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాల లోనే అన్ని రకాల విద్య అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో సరైన విద్య లేక వెనుకబడిన ప్రాంతంగా పిలవబడేది కానీ నేడు నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి విద్యాపై ప్రత్యేక పెట్టడం జరిగింది ఇటీవలే మెడికల్ లో ఎంబిబిఎస్ సీట్లను ఎనిమిది మంది విద్యార్థులు సాధించడం జరిగింది గద్వాల ప్రాంతం నుండి అదేవిధంగా వివిధ రకాల పోలీస్ టీచర్స్ గవర్నమెంట్ ఎంప్లాయిలలో కూడా విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం జరిగిందన్నారు. కే.టి దొడ్డి మండలంలో సైనిక్ గురుకుల పాఠశాల నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ చేసి పనులను ప్రారంభించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు తెలిపారు. అదేవిధంగా కాకులారంలో కూడా ప్రభుత్వ పాఠశాలను త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. జిల్లాకు నవోదయ కూడా మంజూరు కావడం జరిగింది భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా విద్యకు సంబంధించిన అన్ని రకాల కోర్సులు విద్యాపరమైన వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి యాదవ్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, హెచ్ఎం జహురుద్దీన్, ఉపాధ్యాయులు , కాంట్రాక్టర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

శంషాబాద్ బస్ స్టేషన్‌లో "మహాలక్ష్మి పథకం" వేడుకల కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జు-5 రెగ్యులర్ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బహుమతి అందుకున్న శాలువాతో సత్కరించారు, చేసింది కేక్ కటింగ్ కూడా జరిగింది. బస్ స్టేషన్‌లో సమావేశమైన ప్రయాణికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రసంగించారు.



## ఎస్సీ వసతి గృహ కార్మికులకు రెండు సంవత్సరాల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు సంవత్సరాల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో నోడల్ ఆఫీసర్ దివ్యకు, మరియు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సన్మా భాను లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎస్సీ కళాశాలల వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు సంవత్సరాల నుండి వేతనాలు విడుదల చేయలేదన్నారు. వేతనాల గురించి జిల్లా స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కార్మికుల వేతనాల విషయంలో రాష్ట్ర స్థాయిలో సంక్షేమ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 20 నెలలుగా కార్మికులకు వేతనాలు అందకపోతే వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. సాంకేతిక సమస్యల పేరుతో కార్మికులను పస్తులుంచడం సరైనది కాదన్నారు. అధికార యంత్రాంగం సైతం కార్మికులకు సక్రమంగా వేతనాలు అందుతున్నాయా లేదా అని పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కార్మికులకు నెలనెలా సక్రమంగా వేతనాలు అందజేయాలని, వసతి గృహ కార్మికులను ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించి పని భారాలు తగ్గించాలని, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే రాష్ట్ర అధికార యంత్రాంగం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సి వసతి గృహ కార్మికులకు పెండింగ్లో ఉన్న రెండు సంవత్సరాల వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజా భవన్ ఎదురుగా ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార యంత్రాంగం వారం రోజుల్లో కార్మికుల వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ కార్మికులు శశికళ, హైమావతి,రామేశ్వరమ్మ, పార్వతమ్మ,సరస్వతి, ఉల్లిగమ్మ, జయమ్మ, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘాలు కాలనీలా అభివృద్ధికి పట్టుకొమ్మలు

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు,**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత ఉదయం)**

సంక్షేమ సంఘాలు, అసోసియేషన్లు బస్తీ సమస్యల పరిష్కారంలో ముందుండాలని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఆదివారం జరిగిన పర్వత నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పార్టీకి చెందిన రాజారావు వర్గం విజయం సాధించింది. ఈ అసోసియేషన్ సభ్యులు మంగళవారం బండి రమేష్ నీ కూకట్ పల్లి లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ వారిని అభినందించారు. పర్వత నగర్ లో నెలకొన్న సమస్యలను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. దీనిపై రమేష్ స్పందిస్తూ బస్తీ తోపాటు నియోజకవర్గం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజరావ్ యాదవ్, వాసు, నరేష్, భర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# కాటా బట్టేబాజ్ మాటలు బంద్ చేయు...

**హరీష్ రావు కోసం మాట్లాడే ముందు నీ స్థాయి తెలుసుకో: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పదవులు, టిక్కెట్లు అమ్ముకునే నీచ చరిత్ర "కాటా" సొంతం**

**మంత్రి దామోదర కూతురు పెళ్లి పేరుతో చేసిన వసూళ్ల సంగతి చెప్పమంటావా !?**

**జిల్లా మంత్రి ఒత్తిడితోనే మా మీద అక్రమ మైనింగ్ కేసు పెట్టారు**

**కాటా ఆరోపించిన భూముల కబ్జా విషయం వట్టి మాటలే**

**ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే**

**అనవసర ఆరోపణలు చేస్తే గట్టి గుణపాఠం చెప్తాం**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరిక**



**పటాన్ చెరు, మార్చి 31 (ప్రభాత ఉదయం):**

తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు పై, మూడు సార్లు ప్రజల మద్దతు తో గెలిచిన నా మీద మాట్లాడే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్ కు లేదని,ఇప్పటికైనా బట్టేబాజ్ మాటలు బంద్ చేసి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పైన. తన పైన వ్యక్తిగతంగ చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పటాన్చెరు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చిత్తుగా ఓడిన కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావుపై, మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నాపై ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీని ఓడించి..ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పిన కాటా తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలకు బీ ఫామ్ లు అమ్ముకోవడం,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి గ్రామానికి, మండలానికి, మున్సిపాలిటీలకు, డివిజన్లకు ఏజెంట్లను పెట్టుకొని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడడం నిజం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 40 లక్షలకు అమ్ముకున్నా విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు పెళ్లికి బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు.జిల్లా మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకొని తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు.

కోర్ట్ ఆదేశించిన రీ సర్వే చేయట్లేదు,2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని లక్డారంలో సర్వేనెంబర్ 738 లో 15 ఎకరాల భూమిని క్రషర్ కోసం కేటాయించారన్నారు. అప్పటికే ఆ భూముల్లో ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ ఆ భూముల్లో జాతీయ రహదారికి సంబంధించి కంకరణ మైనింగ్ నిర్వహించారని అదే స్థలాన్ని తమ సంతోష్ శాండ్ కంపెనీకి మైనింగ్ కి కేటాయించగా తాము అక్కడ క్రషర్ వ్యాపారం నిర్వహించామన్నారు. అయితే అప్పటికే ప్రోగ్రెస్ కంపెనీ మైనింగ్ నిర్వహించిన వాటా తేల్చకుండానే తమ పై మంత్రి దామోదర కక్ష కట్టి రాత్రికి రాత్రే 11 తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 38 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని ఆరోపిస్తూ పదిరెట్లు పెనాల్టీ వేసి 380 కోట్ల రాయల్టీ చెల్లించాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. అయితే చివరకు 58 కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీ సర్వే నిర్వహించి ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ కంపెనీ చేసిన మైనింగ్ లెక్క తేల్చాలని కోర్టు ఆదేశించిన అధికారుల పై ఒత్తిడి తెచ్చి సర్వే నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

**భూకబ్జా ఆరోపణలు అవాస్తవాలు**

పోచారం సర్వేనెంబర్ 62లో తమ కుటుంబ సభ్యులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిని కబ్జా చేసి విక్రయించారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 1974 లో స్వాతంత్ర సమరయోధుల కోటా కింద సర్వే నంబర్ 62 లో వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఆ తర్వాత 1997 లో ఆ భూమిని ప్రేమ్ లాల్ అనే వ్యక్తికి అమ్మగా ఆ తర్వాత ఆ భూములను మరికొందరు కొని ప్లాట్లు చేసి ఇండ్లు నిర్మించి విక్రయించారని తెలిపారు. ఈ విషయంలో కాట నిజ నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.పార్టీలోని ఆనంద్ నగర్ లేఔట్ లో ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూముల్లో తమ ప్రమేయం లేకున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అన్నారంలో 117 మంది రైతుల దగ్గర నుంచి 12 లక్షల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలను ఖండించారు. ఆ భూములు 81 మందికి సర్టిఫికెట్లు అందించామన్నారు. 2001 నుంచి రాజకీయాల్లో ఉన్న తాను తన సొంత భూములను నమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ఒక గజం స్థలం నేను కబ్జా చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు.సొంత కుటుంబానికి న్యాయం చేయని నువ్వా మాట్లాడేది అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్ మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సొంత తల్లికి తిండి పెట్టకుండా, తోడబుట్టిన తోబుట్టువులను, అన్నా వదినలను మోసం చేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయతీ పెట్టుకునే ఈ దుర్మార్గుడు ప్రజలకు సేవ చేస్తానని డైలాగులు కొట్టడం హాస్యాస్పదమన్నారు. సొంత కుటుంబ సభ్యులకు న్యాయం చేయని నువ్వు పటాన్ చెరు ప్రజలకు ఏం ఒరగబెడుతావని ప్రశ్నించారు. అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకొని ప్రభుత్వం దగ్గర నిధులు తెచ్చి పటాన్ చెరు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. మరొకసారి అవాకులు చేవాకులు మాట్లాడుతూ అవాస్తవాలను ప్రచారం చేస్తే గట్టి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.



# మృతి చెందిన కొడుకు చివరి చూపు కోసం తల్లి ఆవేదన

**ఆనంద్ కృష్ణారెడ్డి చొరవతో కొడుకు మృతదేహం తరలింపు**

**పటాన్ చెరు, మార్చి 31 ప్రభాత ఉదయం:**

మృతి చెందిన కొడుకు మృతదేహం కోసం తల్లడిల్లిన తల్లి కోరిక తీర్చేందుకు బిజెపి బొల్లారం డివిజన్ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చొరవ తీసుకుని మృతదేహాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.మల్లంపేట్‌లో నివాసం ఉంటున్న కుష్ కుమార్ (21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనలో, అతని తల్లి ఆవేదనను చూసి చలించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మానవత్వంతో స్పందించారు. మృతదేహాన్ని సొంత ఊరికి పంపేందుకు అడ్డుపడిన మృతుని మామకు నచ్చజెప్పి, తన వంతుగా రూ. 20,000 ఆర్థిక సాయం అందించి, ఒక కుటుంబ సభ్యుడిలా దగ్గరుండి అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహాన్ని పంపించారు.మృతదేహాన్ని పంపించే ముందు ఆనంద్ కృష్ణారెడ్డి స్వయంగా మృతుని తల్లితో ఫోన్‌లో మాట్లాడి ఆమెను ఓదార్చారు. అనంతరం అక్కడ ఉన్న యువకులను, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంగా మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ.. "మీరందరూ ఇక్కడికి వచ్చింది కష్టపడి పని చేసుకుని, డబ్బు సంపాదించి మీ కుటుంబాలను పోషించుకోవడానికి. తొందరపడి ప్రేమ వ్యవహారాల్లో పడి, ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మీరు ఇక్కడ ప్రాణాలు తీసుకుంటే, అక్కడ మీ తల్లిదండ్రులు పడే వేదన వర్ణనాతీతం అన్నారు. కన్నవారిని కడదాకా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. దయచేసి ఎవరూ ఆవేశంతో ఆత్మహత్యల వంటి దారికి వెళ్లకండి అని హితవు పలికారు.ఒక తల్లి ఆవేదనను తీర్చడమే కాకుండా, యువతలో చైతన్యం నింపేలా మాట్లాడిన ఆనంద్ కృష్ణారెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు దేవుడిలా వచ్చి ఆదుకునే వ్యక్తి మాకు దొరకడం మా అదృష్టం అని కొనియాడారు.

# కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

**కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలోని**

**ఇద్దరు కుమారులను చంపి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి**

**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. తన ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్‌లను చంపి, తల్లి స్రవంతి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ప్రవీణ్ ఇటీవల రెండో పెళ్లి చేసుకోవడమే ఈ ఘోరానికి కారణమని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా చెందిన ప్రవీణ్ కుమార్, స్రవంతి గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. అనంతరం ఇద్దరు కుమారులు పుట్టిన తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో గత రెండు సంవత్సరాలు నుండి విడివిడిగా ఉంటున్నారు. ప్రవీణ్ విడాకులు ఇవ్వకుండానే మరో యువతని వివాహం చేసుకోవడంతో గొడవలు ఇంకా ముదిరాయి. దీంతో అప్పటినుంచి పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. వరంగల్ జిల్లాలో ఇతనిపై కేసులు కూడా పెట్టడం జరిగింది. అయితే ఇటీవల మళ్లీ స్రవంతిని మంచిగా చూసుకుంటానని తల్లి ఇంటి నుంచి కైతలాపూర్ తీసుకొచ్చాడు. కాగా నాలుగు రోజుల క్రితం ఇదే విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరగగా పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. అనంతరం భర్త ప్రవీణ్ పెద్దమనుషుల సమక్షంలో మంచిగా చూసుకుంటానని నమ్మించి భర్త తిరిగి ఇంటికి తెచ్చాడు. ఉదయం 9 గంటలకు భర్త బయటకు వెళ్లగానే స్రవంతి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టింది. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో దారుణం

**మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం**

**శుభ్రం చేయడానికి వెళ్లిన ఆయాకు కనిపించిన మగ శిశువు మృతదేహం**

**ప్రసవం అనంతరం శిశువును ఫ్లష్ ట్యాంకులో పడేసిన గుర్తుతెలియని మహిళ**

**ఘటనా స్థలానికి చేరుకున్న కుకట్‌పల్లి పోలీసులు**

**సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితురాలి కోసం గాలిస్తున్న పోలీసులు**

**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం ఆయన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నరసమ్మ అనే ఆయామ్మ రామ్‌దేవ్ రావు ఆసుపత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఓపీడీ మహిళల వాష్‌రూమ్‌లోని ఫ్లష్ ట్యాంక్‌లో ఒక నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే, ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఇండియన్ టాయిలెట్ ఫ్లష్ ట్యాంక్‌లో నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. గుర్తు తెలియని మహిళ ఈ మగ శిశువుకు జన్మనిచ్చి, జననాన్ని దాచిపెట్టి, శిశువును వదిలివేసిందని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం తరలించారు. గుర్తు తెలియని మహిళను గుర్తించి, మరణానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకోవడానికి సి సి టీవీ ఫోటోల ద్వారా నిందితురాల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



మిడ్కో కు నివాళులు అరిపిస్తున్న కుటుంబం సభ్యులు

# మిడ్కోకు విప్లవ జోహార్లు అర్పించిన కుటుంబం సభ్యులు, నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో విప్లవ సాహిత్య కారిణి గుమ్మడవెల్లి రేణుక (మిడ్కో ) తొలి వర్ధంతి సభను బంధుమిత్రుల కమిటీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు మిడ్కో తండ్రి సోమయ్య స్వాగతం పలుకగా, బంధుమిత్రుల కమిటీ నాయకులు పద్మకుమారి, విమలక్క అధ్యక్షుతన సభ జరిగింది.ఈ సభకు వక్తలుగా మాతృక పత్రిక ఎడిటర్ రమాసుందరి, పౌరహక్కుల సంఘం నాయకులు లక్ష్మణ్, విప్లవ రచయితల సంఘం నాయకులు పాణి, సామాజిక ఉద్యమకారిణి సజయ, అరుణోదయ సంఘం నాయకురాలు విమలక్క, పి ఓ డబ్ల్యూ సంధ్య, జర్నలిస్ట్ భరద్వాజ్ పాల్గొని మిడ్కో ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆమెకు మనము ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం.ఎల్.పి.ఐ రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, తెలంగాణ ఉద్యమకారుడు నలమాస రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు పాకాల వెంకన్న, అశోక్ కుమార్ కడవెండి బిఆర్ఎస్ గ్రామ కమిటీ, సర్పంచ్, ప్రజలు హాజరై మిడ్కో స్థూపం వద్ద ఆమె చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించి మిడ్కో అందించిన సాహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

# జోయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సిబిఎస్ఇ గుర్తింపు

**పటాన్ చెరు/ కుత్బుల్లాపూర్ మార్చి 31 ప్రభాత ఉదయం:**




సిబిఎస్ఇ గుర్తింపు పొందిన పాఠశాల జాబితాలో జోయ్ స్కూల్ కు స్థానం లభించింది. దీనికి సంబంధించిన సీ.బీ.ఎస్.ఈ. అఫిలియేషన్ మంజూరు చేయబడిన స్కూల్ అఫిలియేషన్ నంబర్ 3630660 లభించినట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పొందడం ద్వారా నాణ్యమైన విద్యను అందించాలనే తమ అంకితభావానికి నిదర్శనంగా, ఆధునిక విద్యా సదుపాయాలు, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలు, విలువల ఆధారిత శిక్షణ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి జోయ్ స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పాఠశాల చైర్మన్ ప్రసాద్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విజయానికి తోడ్పడిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి, శ్రేయోభిలాషులందరికీ ఫౌండర్ డైరెక్టర్ సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా అత్యున్నత విద్యా ప్రమాణాలను కొనసాగిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని జోయ్ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.




# చలివేంద్రం ప్రారంభం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 5 (ప్రభాత ఉదయం)**

మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యాలయాలకు వచ్చేప్రజల కోసం వేసవికాలంలో దాహార్తి తీర్చడానికి అధికారులు ప్రతి కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, సూపరిడెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రేణుక,తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## నగర ప్రజలకు కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపు

**హైదరాబాద్, మార్చి 31(ప్రభాత ఉదయం)**

2026-2027 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.ఏప్రిల్ నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026--27)కి సంబంధించిన మొత్తం ప్రాపర్టీ టాక్స్‌ను ముందుగానే చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభించనుందన్నారు .గత సంవత్సరాల బకాయిలపై ఈ రాయితీ వర్తించదన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులు 2026-2027 ఆర్థిక సంవత్సరంకు గానూ ముందుగానే తమ ఆస్తి పన్ను చెల్లించి ప్రభుత్వం కల్పించిన 5% రాయితీని పొందాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.